రిపోర్టర్స్ కావలెను
విశేష ప్రజాదరణ పొందుతున్న
తెలుగు తేజం దిన పత్రికకు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా, నియోజకవర్గాలు,
మండలాలలో విలేకర్లు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం
వెంటనే సంప్రదించండి.
9059591389, 9494181170

RNI No : APTEL/2009/27751

# తెలుగు తేజం దినపత్రిక

గౌరవ సంపాదకులు : డా॥ జి.వి.యన్.ఆర్.యస్.యస్.యస్.వరప్రసాద్
e-Mail : editortelugutejam@gmail.com



Published from Vijayawada | సంపుటి (Volum) -12 సంచిక (Issue)-145 | బుధవారం 12 జులై -2023 | వెల : రూ. 2 పేజీలు-8

# అమరావతి రాజధాని కేసు విచారణ వాయిదా

- డిసెంబర్ లో విచారిస్తామన్న ధర్మాసనం
- అత్యవసర విచారణ సాధ్యం కాదని క్లారిటీ
- నవంబర్ వరకు ఇతర కేసులు ఉన్నాయని వెల్లడి



**న్యూఢిల్లీ** అమరావతి రాజధాని వ్యవహారంలో దాఖలైన పిటిషన్లను డిసెంబర్ లో విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈమేరకు విచారణను వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఈ కేసును అత్యవసరంగా విచారించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కోర్టు తోసిపుచ్చింది. ఇతర రాజ్యాంగ ధర్మాసనాల కేసులు విచారించాల్సి ఉందని, నవంబర్ వరకూ ఈ కేసుల విచారణ జరుగుతుందని చెప్పింది. ఈమేరకు మంగళవారం నాడు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ద్విసభ్య ధర్మాసనం ఈ కేసును పరిశీలించి విచారణను డిసెంబర్ కు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వ తరఫు న్యాయవాది అభ్యర్థనను మన్నించలేమని పేర్కొంది. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలన్న ఏపీ హైకోర్టు ఆదేశాలపై జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆరు నెలల్లో అమరావతి రాజధానిని నిర్మించాలని హైకోర్ట్ జారీ చేసిన ఆదేశాలపై సుప్రీం స్టే విధించింది. అయితే, కేంద్ర ప్రభుత్వం, ప్రతివాదులకు కోర్టు నోటీసులు ఇచ్చింది. గతంలో ఈ కేసు విచారించిన న్యాయమూర్తి జస్టిస్ జోసెఫ్ పదవీ విరమణ చేశారు. దీంతో ఈ కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదిల బెంచ్ కు బదిలీ అయింది.



## దర్శి బస్సు ప్రమాద ఘటనపై
# దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం జగన్

**అమరావతి, (తెలుగుతేజం విలేఖరి)** ప్రకాశం జిల్లాలో ఓ పెళ్లి బృందం బస్సు సాగర్ కాలువలోకి దూసుకెళ్లి ఏడుగురు మరణించడం తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంపై సీఎం జగన్ స్పందించారు. ప్రకాశం జిల్లా దర్శి సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైందన్న వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు తోడుగా నిలవాలని ఆదేశించారు. గతరాత్రి దర్శి నుంచి పెళ్లి వారితో కాకినాడ వెళుతున్న ఆర్టీసీ ఇంద్ర ఏసీ బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, పక్కనే ఉన్న సాగర్ కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా, 12 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ కు తరలించినట్టు తెలుస్తోంది.

# దర్శి సమీపంలో పెళ్లి బృందానికి ప్రమాదంపై పవన్ కల్యాణ్ స్పందన




*దర్శి సమీపంలో సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు*
*ఏడుగురి మృతి*
*తీవ్ర విచారం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్*

*మానవ తప్పిదమా? బస్సు కండిషన్ సరిగా లేదా? అనేది తేల్చాలని స్పష్టీకరణ*

**అమరావతి, (తెలుగుతేజం విలేఖరి)** ప్రకాశం జిల్లా దర్శి సమీపంలో ఓ పెళ్లి బస్సు సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన ఘటనలో ఏడుగురు మృత్యువాతపడడం తెలిసిందే. దీనిపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించారు. పెళ్లి బృందంతో వెళుతున్న ఆర్టీసీ బస్సు సాగర్ కెనాల్ లో పడిపోయిన ఘటనలో ఏడుగురు చనిపోయారని, 12 మంది గాయపడ్డారని తెలిసి చాలా బాధ కలిగిందని తెలిపారు. ఎంతో వేడుకగా పెళ్లి ముగించుకుని కాకినాడలో రిసెప్షన్ కోసం వెళుతున్న ముస్లిం కుటుంబాలకు చెందిన వారు ఈ ప్రమాదంలో మరణించడం అత్యంత విచారకరమైన విషయం అని పేర్కొన్నారు. గత అర్ధరాత్రి జరిగిన ఈ దుర్ఘటన మానవ తప్పిదమా? లేక ఆర్టీసీ బస్సు సాంకేతిక స్థితి సక్రమంగా లేదా అనే విషయమై అధికారులు దర్యాప్తు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వివరించారు.

# 'స్పృహ లేకుండా మాట్లాడటం..బురద చల్లేయడం పవన్‌కు అలవాటు'



**కాకినాడ : , (తెలుగుతేజం విలేఖరి)** పవన్ కళ్యాణ్‌పై ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మండిపడ్డారు. అవగాహనలేమితోనే వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నాడని, ప్రజల్లో ఏం జరుగుతుందో పవన్‌కు తెలియడం లేదని విమర్శించారు. స్పృహ లేకుండా మాట్లాడటం, బురద చల్లేయడం పవన్‌కు అలవాటైందని, సీఎం జగన్‌పై కక్ష, ద్వేషం, అసూయతోనే పవన్ మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు కురసాల కన్నబాబు. వాలంటీర్లతో మంగళవారం సమావేశమైన కురసాల.. అనంతరం మాట్లాడుతూ 'ప్రజల్లో వాలంటీర్లకు, ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో పవన్‌కు కడుపు మంట. పవన్ కు కొంచెమైన ఆలోచన.. సభ్యత ఉందా?, సభ్యత సంస్కారం లేకుండా ఎవరిని పడితే వాళ్ళను దూషిస్తున్నాడు. వాలంటీర్ల వ్యవస్థను సిఎం జగన్ తీసుకువచ్చారాని తప్పుడుగా చిత్రికరించాలని కోరిక. 2021 నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో నివేధిక ప్రకారం మహిళల అదృశ్యంలో ఏపీ 11 వ స్థానం లో ఉంది. రికవరీలో 2 వ స్థానం లో ఉంది. మరీ మనకన్న ముందున్న 10 రాష్ట్రాల్లో వాలంటీర్ వ్యవస్థ లేదు కదా?, ఆ రాష్ట్రాల్లో మహిళల అదృశ్యానికి కారణం ఎవరూ?, స్పృహ లేకుండా మాట్లాడడం.. బురద చల్లేయడం పవన్‌కు అలవాటు అయ్యింది. దీని మీద చర్చలు జరగాలి.. మనం వెళ్ళి షూటింగ్ లు చేసుకోవాలి అన్న తీరులో పవన్ ఉన్నాడు. 2.80 లక్షల మంది మనోభావాలు దెబ్బ తీశానన్న ఆలోచన పవన్‌కు లేదు' అని కురసాల పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ, సీఎం యోగిని చంపేస్తాం..
## బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్



**లక్నో :** ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఓ 42 ఏండ్ల వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం రాత్రి ఉత్తరప్రదేశ్ హెల్ప్ లైన్ నంబర్ 112కు ఫోన్ చేసి, మోదీ, యోగిని చంపేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ బెదిరింపు కాల్‌పై విచారణ చేపట్టారు. ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని గోరఖ్‌పూర్ వాసిగా గుర్తించి, అరెస్టు చేశారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, బెదిరింపులకు పాల్పడిన సమయంలో మద్యం సేవించి ఉన్నట్లు తేలిందన్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



2లో

# హిమాచల్ లో వరుణుడి బీభత్సం..
## 30 మంది మృతి.. రూ.3వేల కోట్ల మేర నష్టం..!




# జమ్మూకశ్మీర్ ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..!
## ఆగస్టు 2 నుంచి రోజువారీ విచారణ..!

**న్యూఢిల్లీ** జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారించింది. ఆగస్ట్ 2వ తేదీ నుంచి పిటిషన్లపై విచారణను ప్రారంభించనున్నట్లు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేసింది. అలాగే రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ ఆయా పిటిషన్లను విచారించనున్నది. అయితే, ఎవరైనా పిటిషన్లపై వాదనలు వినిపించాలనుకున్నా, అభిప్రాయాలు

మిగతా 2లో

# కావలి ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పటికీ మరువలేను: నారా లోకేశ్
## నెల్లూరు జిల్లాలో కొనసాగుతున్న లోకేశ్ యువగళం



**అమరావతి, (తెలుగుతేజం విలేఖరి)** టీడీపీ అగ్రనేత, మాజీమంత్రి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ కొత్తపల్లి గ్రామంలో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తపల్లి గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లోకేశ్ ను పలు అంశాలపై ప్రశ్నలు అడిగారు. అందుకాయన అందరికీ ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. పాదయాత్ర మొదలు పెట్టిన రోజు మీ మనస్సు లో ఉన్న ఆలోచన ఏటి? యువతకు మీరు ఇచ్చే మెసేజ్ ఏంటి? అని ఓ యువతి ప్రశ్నించారు. వరి రైతులు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం కొనుగోలు చేయడంలేదని, ఒకవేళ కొనుగోలు చేసినా. డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. 15 ఏళ్లుగా వచ్చే పెన్షన్ జగన్ కట్ చేశాడని ఒక వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారని, కరెంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదని కొందరు గ్రామస్తులు తెలిపారు. డ్వాక్రా యానిమేటర్లుగా పనిచేస్తున్న తాము జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నామని కొందరు మహిళలు లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. యువగళం లక్ష్యం ఏంటి? టీడీపీ అధికారంలోకి వస్తే మీరు సీఎం అవుతారా అని ఓ యువకుడు లోకేశ్ ను ప్రశ్నించారు. టీడీపీ హయాంలో చదువుకునే బాలికలకు సైకిళ్లు అందించారని, ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఆ పథకం ఆపేసిందని కొత్తపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న జగనోరా వైరస్ కి చంద్రబాబు గారే వ్యాక్సిన్ అని లోకేశ్ స్పష్టం చేశారు. బాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు అని అభివర్ణించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కావలి ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పటికీ మరవలేనని స్పష్టం చేశారు.



# నేపాల్‌లో కుప్పకూలిన హెలికాప్టర్..
## పైలట్ సహా ఆరుగురు మెక్సికన్లు మృతి

**ఖాట్మండు :** నేపాల్‌లో హెలికాప్టర్ అదృశ్యమైన ఘటన విషాదంగా మారింది. సోలుఖుంబు నుంచి ఖాట్మండుకు బయల్దేరిన హెలికాప్టర్.. 10 నిమిషాల తర్వాత కంట్రోల్ టవర్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఉదయం 10:04 గంటలకు బయల్దేరిన హెలికాప్టర్.. 10 :13 గంటలకు అదృశ్యమైంది. దీంతో త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సిబ్బంది అప్రమత్తమైంది. అనంతరం మరో చాపర్ ద్వారా అదృశ్యమైన హెలికాప్టర్‌ను గాలించగా, లామ్జురా పాస్ వద్ద కొండల్లో హెలికాప్టర్ కుప్పకూలినట్లు గుర్తించారు. దీంతో పైలట్‌తో పాటు ఐదుగురు మెక్సికన్లు ప్రాణాలు కోల్పోయారు. కుప్పకూలిన చాపర్‌ను మనాంగ్ ఎయిర్ హెలికాప్టర్‌గా అధికారులు నిర్ధారించారు. మృతులను మెక్సికోకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు. జీ ఫెర్నాడో(95), రిన్‌కాన్ ఇస్మాయిల్(98), గోంగలెజ్ అబ్రిల్(72), గోంగలెజ్ ఓలాషియో లూజ్(65), మరియా జెస్సీ(52) గా గుర్తించారు. వీరిలో ఇద్దరు పురుషులు కాగా, మిగతా వారు మహిళలు.

# సంపాదకీయం...

## ఒంటరైన పవన్... రాజకీయమంటే ఇదే...?

పవన్ కళ్యాణ్ దూకుడు పాలిటిక్స్ కి ఒక్కసారిగా చెక్ పడినట్లు అయింది. ఇంతకాలం తాను ఏది మాట్లాడినా రైట్ అనుకుంటూ సాగిన ఆయన స్పీడ్ కి బ్రేకులు పడ్డాయి. ఏపీ లో అతి పెద్ద వ్యవస్థగా ఉన్న వాలంటీర్ల మీద పవన్ చేసిన బేస్ లెస్ ఆరోపణల తో ఆయన ఇరుకునపడ్డారు. ఆయన కు ఆ సమాచారం కేంద్ర నిఘా సంస్థలు ఇచ్చాయని అంటున్నారు.కానీ తెర వెనక వారు ఎవరో అనవసరం. ఒక రాజకీయ పార్టీని నడుపుతున్న అధినేతగా పవన్ తాను చేసిన కామెంట్స్ కి ఆయనే బాధ్యత వహించాలి. పవన్ కి స్క్రిప్ట్ టీడీపీ నుంచి టీడీపీ అనుకూలమీడియా నుంచి వస్తోంది అని వైసీపీ ఆరోపణలు చేయవచ్చు. ఎవరు ఇచ్చినా లేక తాను సమాచారం సేకరించుకున్నా లేక కేంద్రంలోని నిఘా వర్గాలు చెవి లో చెప్పినా ఇపుడు జనం ముందు ఉన్నది పవన్ మాత్రమే.ఆయన వాలంటీర్ల మీద చేసిన దారుణమైన ఆరోపణల మీద రాజకీయాల కు అతీతంగా సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మేధావి వర్గం నుంచి కూడా నిరసనలు వస్తున్నాయి. ఒక కొత్త వ్యవస్థ ఏపీ లో రూపుదాల్చింది. అది సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. అంత మాత్రాన వాలంటీర్ల వ్యవస్థలో లోపాలు లేవు అని కావు. వారి విషయంలో ఏమి చేయాలో విధానపరంగా పవన్ మాట్లాడి ఉంటే బాగుండేది.కానీ ఆయన బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. సంఘ వ్యతిరేక శక్తులతో లింక్ పెట్టి మరీ వాలంటీర్లను కార్నర్ చేశారు. అదే ఇపుడు ఆయన కు బిగ్ ట్రబుల్ ఇస్తోంది. పవన్ ఏపీలో కూటమి కట్టాలని అనుకుంటున్నారు. ఆయనకు కేంద్రం లో అధికారం చేస్తున్న బీజేపీ తో పొత్తు ఉంది. మిత్ర పక్షం నేత ఇంతలా ఇరకాటంలో పడితే దాన్ని ఏదో విధంగా సర్దుబాటు చేసేలా నైతికంగా అయిన సపోర్ట్ ఉండేలా బీజేపీ నుంచి ఏదైనా రావాలి. కానీ బీజేపీ ఫుల్ సైలెంట్ గా ఉంది.దానికి కారణం జనసేన బీజేపీ పొత్తు అన్న మాటే కానీ రెండు పార్టీలు ఎక్కడా కలసి చేసిన పోరాటాలు కార్యక్రమాలు లేవు పవన్ కూడా తన సభల లో బీజేపీ పేరు ఎత్తడంలేదు. దాంతో ఆయన బాధ ఆయన రాజకీయం మనకెందుకు అన్నదే ఇపుడు బీజేపీ వారికి ఉందేమో తెలియదు. అంతే కాదు ఏపీ లో వాలంటీర్ల వ్యవస్థ మీద పవన్ చేసిన కామెంట్స్ ని సమర్ధిస్తే తాము కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది అన్న ఆలోచన ఉందేమో తెలియదు కానీ బీజేపీ నుంచి సౌండ్ లేదు.ఇక తెలుగుదేశం పార్టీ విషయం తీసుకుంటే పవన్ తో పొత్తు పెట్టుకుంటారు అన్నంతలా బంధం ఉంది. అయితే పవన్ ఇపుడు తన రాజకీయ జీవితం లో ఎన్నడూ లేనంత ఇబ్బందుల్లో ఉంటే టీడీపీ నుంచి ఒక్క సమర్ధింపు మాట రావడంలేదు. పవన్ని పట్టుకుని ఎందుకు అలా టార్గెట్ చేస్తున్నారు అని వైసీపీ మీద ఏదో ఒక విషయం లో అయినా విరుచుకుపడే టీడీపీ నోట ఇపుడు మాట రావడంలేదు.దానికి కారణం. వాలంటీర్లు పవన్ కామెంట్స్ పట్ల గుర్రుగా ఉన్నారు. దాంతో కోరి ఎందుకు వ్యతిరేకత తెచ్చుకోవడం అన్న ముందు జాగ్రత్త ఉండడమే అంటున్నారు. మొత్తానికి చూస్తే పవన్ కామెంట్స్ ఇంటా బయటా అగ్గి పుట్టిస్తున్నాయి. వరసగా రెండవ రోజు కూడా వాలంటీర్లు రోడ్డెక్కారు. వారి ఆందోళన కొనసాగుతోంది.ఈ ఇష్యూలో పవన్ మాటలే ఆయన కు ఇబ్బంది తెచ్చాయని అంటున్నారు. సినీ నిర్మాత దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజా లాంటి వారు కూడా పవన్ దే తప్పు అని మాట్లాడుతున్నారు. పవన్ వాలంటీర్ల మీద చేసిన కామెంట్స్ నీచమైనవి అని కూడా అన్నారు. ఆయన ఇలా మాట్లాడుతారు అని తాను అసలు ఊహించలేదు అన్నారు.మొత్తానికి చూస్తే తానున్న సినీ రంగం నుంచి కూడా మద్దతు రావడంలేదు అన్నదే పవన్ విషయం లో జరుగుతోంది. తొలి దశ వారాహి యాత్ర కు వచ్చిన ఊపుని రెండవ దశలో కంటిన్యూ చేయాలన్న ఉత్సాహం లో ఉన్న పవన్ కి ఆదిలోనే ఇలాంటి ఇబ్బంది ఎదురైంది. అదే సమయం లో రాజకీయంగా తాను ఒంటరిని అని తెలిసివచ్చిందా అన్న చర్చ నడుస్తోంది.

## డాక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఆశ వర్కర్లు

**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగు తేజం ప్రతినిధి** ఆశా వర్కర్ల తమ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 18వ తేదీన చలో విజయవాడ వెళుతున్నామని సీఐటీయూ డాక్టర్లకు రాజుగూడెం తిరువూరు అర్బన్ పి ఎస్ సి ఆశా వర్కర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతంలో పేద గర్భిణీలకు, బాలింతలకు, శిశువులకు, ఆరోగ్య సేవలు అందించడంలో ఆశ వర్కర్లు ఎనలేని కృషి చేస్తున్నారు అంతేకాకుండా ఏరియాలో అధికారులకు అవసరమైన సమాచారం అత్యవసర సమయంలో ఎప్పటికప్పుడు ప్రజలకు



అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు ఆశ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ కింది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు 1 ఆశ వర్కులకు సంబంధం లేని పనులు అప్పగింపరాదు2 ఆశా వర్కర్లకు ఆన్లైన్ వర్క్ తగ్గించాలి 3 ఆన్లైన్ వర్క్ రికార్డు వర్క్ ఒకేసారి చేసే విధంగా చూడగలరు 4 ఆశ వర్కర్లు మెయింటినెన్స్ చేయాల్సిన రికార్డులు డిపార్ట్మెంట్ అందించాలి 5 అనారోగ్యానికి గురైన ఆశ వర్కర్లకు క్యాజు లీవ్ మెడికల్ లెవెల్ ఇవ్వాలి 6 కనీస వేతనం ఇవ్వాలని7 నెట్వర్క్ ఉండి ఆన్లైన్కు ఉపయోగపడేదైనా ఫోన్లు ఆశ వర్కర్లకు ఇవ్వాలని8 ఆశ వర్కర్ ఉద్యోగ భద్రత కల్పించాలని9 రిటైర్డ్ అయిన ఆశ వర్కర్లకు గ్రాడ్యుటి ఇవ్వాలని 10 రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పొడిగించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజుగూడెం పిఎసి లీడర్ రమాదేవి కృష్ణవేణి తిరువూరు అర్బన్ పీఎస్సీ లీడర్లు చిట్టెమ్మ, సులోచన ,విజయ కుమారి, వరలక్ష్మి ,సంధ్య, మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## మచిలీపట్నం ఉదయం గం 5.30 బస్ సర్వీస్ ను పునరుద్ధించాలి




**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగు తేజం ప్రతినిధి** తిరువూరు నుండి మచిలీపట్నం కు వెళ్లే తెల్లవారుజామున గం.5.30 ఎక్స్ ప్రెస్ బస్ సర్వీస్ ను ఆర్టీసీ అధికారులు 10రోజుల క్రితం రద్దు చేయటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీర్ఘ కాలంగా ప్రయాణీకుల అవసరాలకు ఎంతో ఉపయోగకరం గా వున్న ఈ ఉదయం బస్ సర్వీస్ ను రద్దు చేయటం పట్ల ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రం గా వున్న మచిలీపట్నం, ఆ మార్గం లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, జిల్లా కోర్టు కు వెళ్లే కక్షిదారులు, గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్, అంగలూరు డి ఎస్ సి కోచింగ్ సెంటర్కు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం ప్రతినిత్యం వందలాది మంది పట్టణ, మండల,పరిసర ప్రాంతాలనుండి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయాన్నే మచిలీపట్నం రూట్ లోని నూజివీడు, హనుమాన్ జంక్షన్, గుడ్లవల్లేరు, గుడివాడ, మార్గం లో వెళ్లే ప్రయాణీకులకు సమయానుకూలంగా, సౌకర్యం గా వున్న మచిలీపట్నం (బందరు) కు ఉదయం గం 5.30 బస్ సర్వీస్ ను వెంటనే పునరుద్దరించాలని ప్రయాణీకులు , ప్రజా సంఘాలు కోరుతున్నారు.ఇదే విషయమై డిపో మేనేజర్ ను వివరణ కోరగా హైర్ బస్ కాంట్రాక్టు ముగిసినందున ఆ బస్ రూట్ బస్ ను రద్దు చేయటం జరిగిందని ప్రయాణీకుల అవసరాల మేరకు బస్ లు అందుబాటులో లేకపోవటం ఈ పరిస్థితికి కారణం అని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రక్షణనిధి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కు కృషి చేయాలని ప్రయాణీకులు ముక్త కంఠం తో కోరుతున్నారు.

## సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు




**వీరులపాడు తెలుగు తేజం......**ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. వీరులపాడు మండలం అల్లూరు,కొణతాలపల్లి గ్రామ సచివాలయల నందు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు.రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.అర్హులై ఉండి ధ్రువపత్రాలు లేక ఇబ్బందులు పడే వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.గతంలో జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను నానా ఇబ్బందులు పెట్టేవారని,తెలుగుదేశం పార్టీ నాయకుల అనుమతి లేకుండా పథకాలు కూడా అందేవి కాదు అని గతంలో వందల కొద్ది సమస్యలతో ఉన్న అప్లికేషన్లు తమకు వచ్చేవని వాటిని పరిష్కరించమని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పని మాత్రం జరిగేది కాదన్నారు.నేడు జగనన్న ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ప్రజలందరికీ పారదర్శకంగా సేవలందిస్తున్నారని అని అన్నారు.ఎవరి ప్రమేయం లేకుండా అర్హతే ఆధారంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు.ఈ లబ్దిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టేరు లక్ష్మీ జెడ్ పి టి సి అమర్లపూడి కీర్తి సౌజన్య షేక్ కార్పొరేషన్ డైరెక్టరు షేక్ షాహీనాజ్ బేగం, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల రమేష్ బాబు మాజీ జెడ్ పి టి సి కొట్టేరు ముత్తారెడ్డి వైఎస్ ఎంపిపి వేమూరి ఆదాం సర్పంచ్ నంద్రు సౌజన్య ఎంపిటిసి అయిలూరి వెంకట్రావమ్మ మాజీ మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, గాంధీ తదితర ముఖ్య నాయకులు సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఖాజ పుట్టినరోజు వేడుకలు

### స్వాతి రోడ్డులో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రూహుల్లా మేయర్ రాయాన భాగ్యలక్ష్మి





**విజయవాడ (తెలుగుతేజం ప్రతినిధి)** రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్. ఖాజ జన్మదినం సందర్భంగా "షేక్. ఖాజ,ఫాలోవర్స్" షేక్. ఏజియస్,సయ్యద్ బజాన్ ల ఆధ్వర్యంలో భావానీపురం స్వాతి థియేటర్ రోడ్ లో "కేక్"కటింగ్ మరియు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా షేక్. ఖాజ, ఎమ్మెల్సీ ఎండి. రూహుల్లా,నగర మేయర్ శ్రీమతి రాయాన భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్. ఖాజ ని శాలువా కప్పి పూలమాల వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం కేక్ కటింగ్ చేసి పేదలకు అన్నదానం చేసిన జనాబ్ షేక్.ఖాజ, ఎమ్మెల్సీ ఎండి . రూహుల్లా, మేయర్ శ్రీమతి రాయాన భాగ్యలక్ష్మి, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, వైసీపీ నాయకులు 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ఇర్ఫాన్,ఎండి కరిముల్లా, సయ్యద్ మన్సూర్, లాయర్ ఇంతియాజ్,ఖాదర్, అమితాబ్,సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హిమాచల్ లో వరుణుడి బీభత్సం..

### 30 మంది మృతి.. రూ.3వేల కోట్ల మేర నష్టం..!



**హిమాచల్ప్రదేశ్,** ఉత్తరాది రాష్ట్రాల్లో వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ భారీ వర్షాలకు అతలాకుతలమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వానల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ రాష్ట్ర రాజధాని సిమ్లా లో అత్యధికంగా 11 మంది మరణించారు. మృతి చెందిన 30 మందిలో ఇప్పటి వరకు 29 మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు భారీ వర్షం కారణంగా సంభవించిన వరదలకు సుమారు రూ.3,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో చంద్రతాల్, పాగల్ నల్లా, లాహౌల్, స్పితి సహా పలు ప్రాంతాల్లో సుమారు 500 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఇక ఉనా జిల్లాలోని మురికివాడను వరదలు ముంచెత్తాయి. అందులో చిక్కుకుపోయిన 515 మంది కార్మికులను నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సురక్షితంగా రక్షించారు.మరోవైపు రాష్ట్రంలోని తాజా పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖ్ ప్రజలకు సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. వరదల కారణంగా చిక్కుకుపోయిన పర్యాటకులు సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని.. ప్రతి జిల్లాలోనూ మంత్రులు ఉంటూ అక్కడి పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సమాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.'రాష్ట్రంలో ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు వంటి కారణాల వల్ల 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా ప్రాణనష్టం అంత ఎక్కువగా లేదు. ప్రధాన రహదారులు, లింక్ రోడ్లతో సహా 1,300 రోడ్లు దెబ్బతిన్నాయి. రాబోయే రెండు రోజులు అలర్ట్ గా ఉండాలి' అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి అన్నారు.

## విజయోత్సవ ర్యాలీని తలపించిన సంఘీభావ పాదయాత్ర

**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగు తేజం ప్రతినిధి** తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపిన పాదయాత్ర రెట్టింపు జోష్ లో దేవదత్ నారా లోకేష్ యువగళం 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరువూరు మండలం మునుకుళ్ళ అంకమ్మ మహాలక్ష్మి దేవాలయం నుంచి తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ వరకు సాగిన టిడిపి ఇంఛార్జి శావల. దేవదత్ అధ్వర్యంలో సాగిన సంఘీభావ పాదయాత్ర దేవదత్ మాట్లాడుతూ కుప్పంలో ప్రారంభం అయిన యువగళం పాదయాత్ర 153 రోజులుగా 53 నియోజకవర్గాల్లో పూర్తి చేసుకుని 2000 వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకొంది.బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బ్రాహ్మణ అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని తెలుసుకొని వారికి భరోసా ఇచ్చారు.. ఇంఛార్జి దేవదత్ జగన్ రెడ్డి ప్రభుత్వం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీ పరంగా వారికి భరోసా ఇస్తున్నారు.రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో అనే హామీ ఇస్తూ లోకేష్ బాబు ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో ఉన్న 1/3 నియోజకవర్గాల్లో లోకేష్ బాబు యువగళం పాదయాత్ర పూర్తయింది.భవిష్యత్తు గ్యారెంటీలో చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క వర్గానికి అండగా ఉండే విధంగా మేనిపెస్టో ప్రకటించారు. విజయదశమికి పూర్తి మేనిఫెస్టో వస్తే వైకాపా బంగాళాఖాతంలో కలుస్తుంది.టిడిపి యువ నాయుకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 153 రోజులలో 2000 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో ఘనంగా సంఘీభావ పాదయాత్ర,తిరువూరు మండలం మునుకుళ్ల అంకమ్మ తల్లి దేవలయం నుండి తిరువూరుకు సంఘీభావ పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయుకులు, కార్యకర్తలు,వేలాదిగా తరలివచ్చిన టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నియోజకవర్గ ఇంచార్జ్ శావల దేవదత్,మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్,నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకటనర్సిరెడ్డి,వీరారెడ్డి,గడ్డి కృష్ణారెడ్డి,మట్టా వేణు,టౌన్ పార్టీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయుకులు సుంకర కృష్ణమోహన్,తాళ్లూరి రామారావు,మాదాల హరి చరణ్(కిట్టు),కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ళ సురేంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు





## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**గన్నవరం తెలుగు తేజం ప్రతినిధి.** భూతాపనియంత్రణ,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటడంఅలవాటుగాచేసుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం సభ్యులు పిలుపునిచ్చారు.రొటేరియన్ జాస్తి విజయ భూషణ్ కుమార్ సౌజన్యతో గొల్లనపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో. మంగళవారం సీనియర్ రొటేరియన్ చింతపల్లి సీతారామయ్య విశ్రాంతఅధ్యాపకులు,గన్నేవెంకట్రావు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ టి ఎస్ ఆర్ కే ప్రసాద్ ,గ్రామ సర్పంచ్ గణపరపు శాంతి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు ప్రసాద్,రోటరీ ప్రెసిడెంట్ చిమటారామారావు,రొటేరియన్ నర్రా సీతారామారావు,



తదితరులు మొక్కలను నాటారు.విద్యాలయాలు,ఆవాస ప్రాంతాలు పచ్చని వనాలుగా తీర్చిదిద్దబడాలనీ...వన సంరక్షణంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించి తగిన ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామని వారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు,సాంఘిక సంక్షేమ వసతి గృహ వార్డెన్ డానియెల్ ,సి.ఆర్.పి కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## జమ్మూకశ్మీర్ ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..!

మొదటి పేజి తరువాయి

చెప్పాలన్నా ఈ నెల రాతపూర్వకంగా సమాచారం ఇవ్వాలని సీజేఐ కోరారు. ఆ తర్వాత మాత్రం ఎలాంటి అభ్యర్థనలు స్వీకరించబోమన్నారు. 2019, ఆగస్ట్ 5న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో జమ్మూ అండ్ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎలను రద్దు చేసింది. రాష్ట్రం హోదాను తొలగిస్తూ జమ్మూకశ్మీర్, లఢఖ్‌గా విభజించింది. ఆ తర్వాత పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టగా.. రాష్ట్రాన్ని విభజించడానికి జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి ఆమోదం లభించింది. అయితే, జమ్మూ కాశ్మీర్ ప్రజల సమ్మతి లేకుండా పార్లమెంట్ ఆర్టికల్ 370ని రద్దు చేయగలదా..? రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం రాజ్యాంగపరంగా సరైందేనా..? కోర్టు విచారించనున్నది. సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్, లఢక్‌లో శాంతికి దారి తీసిందని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా జమ్మూకశ్మీర్ తీవ్రవాదాన్ని ఎదుర్కొంటోందని, దాన్ని అరికట్టాలంటే ఆర్టికల్ 370ని తొలగించడమే ఏకైక మార్గమని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. నేడు పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు సహా అన్ని అవసరమైన సంస్థలు లోయలో సాధారణంగా నడుస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని, భయం నీడలో బతికిన ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని తెలిపింది. జమ్మూకశ్మీర్ విభజన, ఆర్టికల్ 370పై దాఖలైన పిటిషన్లపై చివరిసారిగా మార్చి 2020లో సుప్రీంకోర్టులోని ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ విచారించింది. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లను ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్‌కి ఇవ్వాలన్న పిటిషనర్ల వాదనలను అంగీకరించేందుకు నిరాకరించింది.ఆర్టికల్ 370కి సంబంధించిన వివరణతో కూడిన ప్రేమ్ నాథ్ కౌల్ కేసు, సంపత్ ప్రకాశ్ కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం గతంలో వెలువరించిన తీర్పులు పరస్పర విరుద్ధంగా లేవని అప్పటి సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టతనిచ్చింది. అయితే, రాష్ట్రంలో అసెంబ్లీ లేని సమయంలో రాష్ట్రపతి పాలన విధించారని, ఆ తర్వాత ఆర్టికల్ 370ని రద్దు చేయడం ప్రజల ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడమేనని పిటిషన్లు ఆరోపించారు.

# సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి

## ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకున్న సీఎం వైయస్ జగన్
## కొణతాలపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**వీరులపాడు తెలుగు తేజం.**........వీరులపాడు మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో గడపగడపకు – మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలని సమన్వత లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలందరూ అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. సంజీవ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ నూతన ఒరవడి సృష్టించారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సీఎం జగన్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు ..ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, గ్రామ సర్పంచ్ నండ్రు సౌజన్య, ఎంపీటీసీ అయిలూరి వెంకట్రావమ్మ, నువ్వుల విశ్వనాథం, అయిలూరి నర్సిరెడ్డి, నరాల రాజేశ్వర్ రెడ్డి, గాంధీ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మినరల్ వాటర్ ప్లాంట్ ను వెంటనే తెరిపించాలని సిపిఎం ధర్నా



**గన్నవరం, తెలుగు తేజం ప్రతినిధి.**గన్నవరం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 20 రోజులుగా మూతపడిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను వెంటనే తిరిగి తెరిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గత 20 రోజులుగా ఆరో ప్లాంట్ మూతపడడంతో మంచినీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రైవేట్ ప్లాంట్లకు వెళితే అధిక రేట్లు వసూలు చేసి జనం జేబులు లూటీ చేస్తున్నారని తెలిపారు. లక్షల రూపాయల వ్యయంతో ప్లాంట్లో నూతన పరికరాలను అమర్చిన ఏడాదికే అవి పాడవడం పై వెంటనే అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గన్నవరం పట్టణంలోని ప్రజల మంచినీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్లాంటును యుద్ధ ప్రాతిపదికపై మరమ్మత్తులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గన్నవరం పంచాయతీ పాలన వ్యవహారంలో వస్తున్న ఇబ్బందుల వల్ల అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో పడుతున్నాయని జిల్లా కలెక్టర్ సరిచేయాలని విన్నవించారు. వీఆర్వో ప్లాంట్ పట్టణ ప్రజలకు ఎంతో అవసరంగా ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎంనాయకులుపాల్గొన్నారు.

# మల్లవల్లి రైతులకు అండగా ఉంటాం

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భరోసా
## జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఆధ్వర్యంలోజనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కలిసిన మల్లవల్లి రైతులు



**బావులపాడు తెలుగు తేజం ప్రతినిధి.**జనసేన పార్టీ అధ్యక్షులు పేదల పెన్నిది పవన్ కళ్యాన్ ని మంగళవారం. ఏలూరులో . మల్లవల్లి రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకురావాల్సిననష్టపరిహారం గురించి వివరించారు .2016 నుండి నష్ట పరిహారం రాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అండ తో పోలీసులు వ్యవహరించిన తీరుపై విస్మయం వ్యక్తం చేసి అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టిన రైతులకు న్యాయ పరంగా అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామిక వాడకు భూములు ఇచ్చామని , నాటి నుండి నేటి వరకు మాకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు. 8 సంవత్సరాలగా అధికారులు చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నాం మాకు న్యాయం జరగలేదని అన్నారు.15 రోజుల్లో సమస్యపరిష్కారం చేస్తానని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ హామీ ఇచ్చిన మాట తప్పారని అన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతులపై పోలీసులు అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టి రిమ్మండ్ కి పంపారని తెలిపారు.14 రోజులకు కండిషన్ బెయిల్ ఇచ్చారని తెలిపారు . నష్టపరిహారం కోసం మేము చేస్తున్న పోరాటానికి పార్టీ గా అండగా ఉంటూ మాకు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణజిల్లా అధికార ప్రతినిధి మరీదు .శివరామకృష్ణ ,గన్నవరం నాయకులు కోలా సతీష్ , రైతులుదోనవల్లి .వెంకట్రావు ,వీసం .మురళికృష్ణ ,రామకృష్ణ ,ముక్కు.శ్రీను ,అక్కిసెట్టి.నరసింహారావు ,పోలవరపూ.నాగమణి ,దోనెపుడి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గారపాడు గ్రామ పంచాయతీకి చెందిన 15 సెంట్లు స్థలం కబ్జా

**గన్నవరం తెలుగు తేజం ప్రతినిధి.**కృష్ణాజిల్లా గన్నవరంనియోజకవర్గం ,ఉంగుటూరు మండలం ,గారపాడు గ్రామ పంచాయతీకి. చెందిన 15 సెంట్లు స్థలాన్ని అధికార పార్టీకి చెందిన చౌటుపల్లి రవి కబ్జా చేసినట్లు మంగళవారం వెలుగు చూసింది. ఈ స్థల విషయమై గ్రామ రెవెన్యూ అధికారి పంచాయతీ సెక్రెటరీ విచారించి స్థలాన్ని గ్రామ పంచాయతీగా నిర్ధారించారు. ఈ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని అధికారులు చెప్పడం జరిగింది. అయినా సరే అతిక్రమించి ఈ స్థలంలో రేకులషెడ్డు నిర్మాణం చెప్పట్టారు. ఆగ్రహించిన గ్రామస్తులు భారీ ఎత్తున అక్కడికి చేరి షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఈ స్థలంలో కమ్యూనిటీ హాల్ కట్టడానికి నిధులు మంజూరు అయ్యాయి అని గ్రామస్తులు చెప్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి షెడ్డు నిర్మాణాన్నిఆపించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



# సచివాలయకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కలిదిండి తెలుగు తేజం ప్రతినిధి.** కలిదిండి మండలం కోరుకొల్లు లో 40 లక్షల నిధులతో నిర్మించబడిన నూతన గ్రామ సచివాలయమునకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు కార్యక్రమం లో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, కెడిసిసి డైరెక్టర్ దాసి సరోజని బాయి, పిఎసిఎస్ అధ్యక్షులు అంకెం నరసయ్య, ఎంపీటీసీ చన్నంశెట్టి శిరీష, సర్పంచ్లు నరహరిశెట్టి నరసయ్య, ఆల రాము, అనపర్తి వడ్డీకాసులు, మామిడిశెట్టి నాగముని, చన్నంశెట్టి సోమేశ్వరరావు, చన్నంశెట్టి శ్రీకాంత్, తోట రమాదేవి, గంగుల బాపనయ్య, దాసి ఏసుబాబు, నంబూరి రాజారత్నం, సుంద్రు లక్ష్మి, వల్లూరి శ్రీను, వలవల ప్రసాద్, వలవల ముసలయ్య, పాతపాటి శాంతరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నాగబాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చారు గుండ్ల కొండపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

- స్థానిక శాసనసభ్యులు వారి మాటను ధిక్కరణ!
- ప్రభుత్వ ఆస్తులను సొంతం చేసుకొనుటకే పార్టీ జంప్ అంటున్నా ఓ వర్గం!
- మున్సిపల్ అధికారులను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అంటున్న బాధితులు..







**జగ్గయ్యపేట (తెలుగుతేజం)** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ ను పట్టణంలోని విద్యానగర్ ఆరో లైన్ లో ఎస్ ఎస్ కాలేజీ ఎదురుగా కరిసే మధుస్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆశీస్సులతో స్థాపించారు. గవర్నమెంట్ ఇచ్చినటువంటి ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ ని నడుపుకుంటు మరి కొందరికి ఉపాధి కొరకు రోడ్డు పక్కన చిన్న బండి లో చేపల పులుసు, చాపల ఫ్రై అమ్ముకోవాలని సామినేని ఉదయభాను వారి ఆదేశంతో ఏర్పాటు చేసుకున్నారు. చారు గుండ్ల కొండ అనేటువంటి వ్యక్తి ఆ స్థలము వద్దకు వచ్చి ఎవడురా నీవు ఇక్కడ ఈ డబ్బా పెట్టడానికి, వెంటనే తీసేయాలి అని చెప్పి జెసిపి వాళ్ళకి ఫోన్ చేసి కరిసే మధును, అతని వద్ద పనిచేస్తున్న నాగరాజు అనే కూలీని మాదిగ నా కొడకల్లారా అని కులం పేరుతో దూషించి, చంపుతానని బెదిరించడంతో మధు భయాందోళనకు గురై 1902 స్పందనకి కాల్ చేయగా సంబంధిత అధికారులు స్పందించి జగ్గయ్యపేట పోలీస్ వారికి తెలియపరచగా ఎస్ ఐ రామారావు విచారణ జరిపి, చారు గుండ్ల కొండపై కేసు సి ఆర్ నెంబర్ 295/2023యు/ఎస్ 506 ఐపీసీ %ట% ఎస్ ఈ సి 3(1)( ఎస్) 2( వి ఏ) ఆఫ్ ఎస్ సి ఎస్ %ట% ఎస్ టి ఎస్ (పి ఓ ఏ) అమెండ్మెంట్ యాక్ట్ ఆఫ్ జగ్గయ్యపేట పిఎస్ గా కేసు నమోదు చేశారు. చారు గుంట్ల కొండ వైసిపి పై పయనం ప్రభుత్వ స్థలాలపై కన్నేటమే నని, గత వారి ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ విషయంలో అనుకోని అనూహ్య సంఘటనలు జరగడంతో అప్పుడు తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈలోపు ప్రభుత్వం మారింది. తను అనుకున్న పనులు సవ్యంగా జరగాలంటే పార్టీ జంప్ అవకతప్పలేదనిపలు పార్టీల నాయకులు కార్య కర్తలు అనుకుంటున్నారు. ఈ క్రమంలోనే పట్టణంలో జరిగిన సంఘటన అందరికీ విధితమే! రాజకీయ నాయకుడిగా తనకు ఎంతమంది సహకరిస్తారో తెలియదు కాని, ప్రతి పార్టీ కార్యక్రమాలలో ఫోటోల లో మాత్రం కనబడుతుంటారని పలువురు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.అప్పుడప్పుడు నాయకుల మన్ననలు పొందటానికి “”పేరు దిబ్బ ఊరు గొప్ప”” లా కార్యక్రమాలు చేస్తుంటారని, తన పబ్బం గడుపుకుంటూ, పార్టీలో అంతర్గత రహస్య సమాచారిగా ఈ పార్టీలో వచ్చారేమోనని పలువురు పార్టీ నాయకులలో గుసగుసల వినికిడి! తన పనికి ఎవరైనా అడ్డొస్తున్నారంటే వారిని తనదైన శైలిలో బెదిరించుటలో హస్త ప్రవీనుడని బాధితులు వాపోతున్నారు. పై విషయంలో టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ నాగ పుష్ప సువివరణ కోరగా చారు గుండ్ల కొండ హాస్పటల్లో ఉన్నానని రెండు రోజుల తర్వాత డాక్యుమెంట్ తీసుకొని వస్తానని అన్నారని, రెండు రోజులు దాటిపోయిన ఇంకా రాలేదని, ఈరోజు మంగళవారం సాయంత్రం లోగా డాక్యుమెంట్తో వస్తానని అన్నారని తెలిపారు. అలాగే అక్కడ ఉన్న ఖాళీ స్థలం చారు గుండ్ల కొండది అని అంటున్నారు. డాక్యుమెంట్ చూపిస్తే గాని, ఆ స్థలము ఎవరిది, ఎంత ఉన్నది అనే విషయం తెలుస్తుంది. తరువాత తగుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. చారు గుండ్ల కొండను వివరణ కోరగా ఆ స్థలము కొని సుమారు 23 సంవత్సరాలు అయిందని, 15 అడుగుల రోడ్డు కూడా నా స్థలంలోనే ఉన్నదని, సామినేని ఉదయభాను చెప్పడంతో రోడ్డుకు నేనే స్థలము ఇచ్చానని అన్నారు. వాయువు మూలలో క్రీ పాయింట్ ఏర్పాటు చేస్తుంటే మా మేడం కి అసలే ఆరోగ్యం బాగాలేదు. ఆ వాయువు మూల మూసి వేస్తే వాస్తు రీత్యా అధిష్టం జరుగుతుందని అన్నాను. కానీ కులం పేరు పెట్టి తిట్టడం కాని, ధూచించటం కాని, జరగలేదని అన్నారు. బాధితుడు కరిసే మధుని వివరణ కోరగా స్థానిక శాసనసభ్యులు వారు సామినేని ఉదయభానుని సంప్రదించి ఆ స్థలములో చిన్న డబ్బా పెట్టుకున్నాని, ఆ విషయం చారు గుంట్ల కొండకు వివరించానాని అయినా వినకుండా కులం పేరుతో దూషించటం, చంపుతానని బెదిరించటంతో భయపడి 1902 స్పందనకి ఫోన్ చేశానని అన్నారు.

# మునిసిపల్ కమిషనర్ డా.జయరాం ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు

**నందిగామ తెలుగు తేజం ప్రతినిధి** నందిగామ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన “జగనన్న సురక్షా ప్రోగ్రాం“ నకు సంభందించి నందిగామ పురపాలకసంఘ పరిధిలోని 4 వ సచివాలయము అయిన మధిర రోడ్డు-2 సచివాలయం నందు ది.11-07-2023 నందు మునిసిపల్ కమిషనర్ డా.జయరాం ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేయుట జరిగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ శాసనమండలి సభ్యులు డాఎంమొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ “జగన్న సురక్షా” ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంటి వద్దకే వచ్చి ప్రజల అర్జీలు తీసుకొని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఎటువంటి రుసుము లేకుండా జారీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. సదరు



సచివాలయ పరిధిలోని ప్రజలు నమోదు చేసిన 1021 సర్వీసులకు గాను 996 సర్టిఫికెట్స్ లబ్దిదారులకు శాసన మండలి సభ్యులు వారి చేతులమీదుగా పంపిణి చేయుట జరిగినది. ఆదాయ, జనన, మరణ, వివాహ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా జారీ చేయటం జరుగుతుంది అని తెలిపారు. అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులు అర్జీ దాఖలు చేసుకోవాలని సూచించారు. సదరు జగనన్న సురక్షా క్యాంపు నందు మార్కెట్ యార్డు చైర్మన్ మహమ్మద్ మస్తాన్ , కౌన్సిలర్లు ఖాలిక్ సాంబయ్య కో ఆప్షన్ సభ్యులు దాసు ,జాఫర్ మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె ఫణి శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కోడిపందాల శిభిరాలపై పోలీసుల దాడి.

**పెడన తెలుగుతేజం :**మండలంలోని జింజేరు, చెన్నూరు, పుల్లపాడు గ్రామాలలో నిర్వహిస్తున్న కోడిపందల శిభిరలపై పెడన పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. జింజేరు గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారాన్ని అందుకున్న పట్టణ యస్ ఐ రవిచంద్ర కుమార్ తమ సిబ్బందిని పంపగా అప్పటికే పోలీసులు వస్తున్నారు అని గ్రహించిన పందం రాయుళ్ళు ఆశ్చయ్యవరపాలెం వైపు పరరైనట్లు జింజేరు గ్రామస్థులు తెలిపారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని యస్ ఐ రవిచంద్ర కుమార్ హెచ్చరించారు...



# ఉమామహేశ్వరపురం వద్ద రోడ్డు ప్రమాదం: ఇరువురు వ్యక్తులు దుర్మరణం, ఒక వ్యక్తికి గాయాలు

**బాపులపాడు తెలుగు తేజం ప్రతినిధి.** కృష్ణాజిల్లా బాపులపాడు మండల ఉమామహేశ్వరపురం వద్ద సోమవారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు దుర్మరణం పొందగా మరో వ్యక్తి గాయపడ్డ ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు వీరవల్లి ఎస్ ఐ చిరంజీవి తన సిబ్బంది తో కలిసి ప్రమాదస్థలానికి చేరుకున్నారు. పోలీసుల కథనంప్రకారంనార్యాపేట. జిల్లాచింతలపాలెం కి చెందిన నలుగురు వ్యక్తులు యనాం నుంచి బొలేరో వాహనంలో సూర్యాపేట వెలుతుండగా మార్గం మధ్యలో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఉమామహేశ్వరపురం వద్దకు రాగానే మూత్ర విసర్జన కోసం వాహనాన్ని రోడ్డు పక్కకి నిలిపారు. వ్యాను లోనించి నలుగురు కిందకు దిగారు. ఒక వ్యక్తి దూరంగా వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్నాడు. మిగతా ముగ్గురు వ్యక్తులు వ్యాను వద్దే వెనుక నిలబడ్డారు. ఇదే సమయంలో వెనుక నుంచి అతి వేగంగా వచ్చిన ఐషర్ వ్యాన్ అగిఉన్న బోలేరో మినీ వ్యాన్ ను ఢికొట్టింది..ఈ ప్రమాదం లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే. దుర్మరణం చెందగా మరోక వ్యక్తి గాయపడ్డాడు . గాయపడిన వ్యక్తిని పోలీసులు అంబులెన్స్ ద్వారా డాక్టర్ పిన్నమనేని సిద్దార్థ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా చింతలపాలెం కి చెందిన ఎస్ కే నాలుగుల్ మీరా , ఎస్ కే మోతీన్ గా పోలీసులు గుర్తించారు.. వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా సి ఎస్ పురం మాజీ కో ఆప్షన్ ఇమామ్ హుస్సేన్ వర్ధంతి వేడుకలు,

**పామూరు జూలై 11 తెలుగు తేజం ప్రతినిధి,,,,** సి ఎస్ పురం మండల మాజీ కో ఆప్షన్ ఇమామ్ హుస్సేన్ కోవిలంపాడు సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ తండ్రి. ఇమామ్ హుస్సేన్ ఎనిమిదవ వర్ధంతి వేడుకలు మంగళవారం బెంగళూరులోని బుజ్జి బ్రదర్స్ క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నివాళులర్పించారు అనంతరం




చిత్రపటానికి పూలమాల తో తండ్రి నివాళలర్పించారు బుజ్జి బ్రదర్స్ తండ్రి పాత జ్ఞాప కాలు గుర్తు చేసుకు న్నారు. ఇప్పటికే తండ్రి పేరు మీద పలు సేవ కార్య క్రమాలు చేస్తు న్నారు గౌరవ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ రాబోయే జయంతి కార్యక్రమం కోవిలంపాడు గ్రామ పంచాయతీ లో పలు సేవ కార్య క్రమాలు తో ఘనంగా నిర్వహిస్తారు. కోవిలంపాడు గ్రామంలో అంద రికీ ఆప్త మిత్రుడిగా, రాజకీయాలలో తనదైన శైలిలో అందరి ఆదరాభిమానాలు పొంది మండల కో ఆప్షన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై అప్పటి నాయకులకు చేదోడు వాదోడు గా ఉండి సి ఎస్ పురం మండలంలోనే ఒక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి మా తండ్రి ఇమామ్ హుస్సేన్ అని బుజ్జి బ్రదర్స్ పేర్కొన్నారు.

# యూనిఫామ్ సివిల్ కోడ్ మాకొద్దు

**అంజుమన్ ఎ ఇస్లామియా 1993 ప్యానల్ అధ్యక్షులు రియాజ్**



**విజయవాడ (తెలుగు తేజం ప్రతినిధి)** యూనిఫామ్ సివిల్ కోడ్ నల్ల చట్టానికి వ్యతిరేకంగా అంజుమన్ ఎ ఇస్లామియా 1993 విజయవాడ వారి ఆధ్వర్యన భవానిపురంలో కుల, మతాలకు అతీతంగా ఆన్లైన్ మెయిల్ ప్రక్రియలో విరివిగా పాల్గొన్నారు.కావున వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి పేద ముస్లింలకు అంజుమన్ ఏ ఇస్లామియా అండగా ఉంటుందని అధ్యక్షులు రియాజ్ తెలిపారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోనికి తీసుకున్న కృష్ణా జిల్లా పోలీసులు

## ప్రజారోగ్యాలతో చెలగాటమాడితే సహించేది లేదు - జిల్లా ఎస్పీ

**మచిలీపట్నం :, (తెలుగుతేజం విలేఖరి)** బంగారు భవిష్యత్తు చూడవలసిన యువతను



వారి స్వలాభం కోసం సులభ సంపాదన మోజులో పడి గంజాయిని విక్రయిస్తూ వారిని మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుస్తున్న కరుడుగట్టిన గంజాయి స్మగ్లర్లను మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి 45 గంజాయి స్మగ్లర్లను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం 51.600 కేజీ ల గంజాయి ను స్వాధీనపర్చుకున్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో గంజా రవాణా మరియు అమ్మకం పై గట్టి నిఘా ఏర్పాటు చేసి నలుగురు కారుడు కట్టిన గంజా స్మగ్లర్ల పై పీడీ యాక్ట్ ప్రయోగించి వారిని రాజమండ్రి సెంట్రల్ జైల్ కి పంపడం జరిగిందన్నారు. గడిచిన 4 సంవత్సరాల కాలంలో 219 కేసులు నమోదు చేసి 616 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి 203 మంది ముద్దాయిలపై షీట్లు ఓపెన్ చేయగా, అందులో కేవలం గత సంవత్సర కాలంలోనే 95 కేసులు నమోదు చేసి, 317 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 497.690 కేజిల గంజాయి ను స్వాధీనం చేసుకొని 78 మంది ముద్దాయిలపై షీట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి మరియు రాష్ట్ర డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు గంజాయి మరియు మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# పెడన 6,16,17 వ సచివాలయలలో బుధవారం జగనన్న క్యాంపు సభ...

**పెడన తెలుగుతేజం :**పెడన మున్సిపల్ పరిధిలోని 6,16,17 వార్డులలో గల సచివాలయాలలో జగనన్న సురక్ష క్యాంపు సభ బుధవారం ఉదయం 10:30 గంటలకు పెడన మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరగనుందని పెడన మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ మొహమ్మద్ ఖాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపు సభను సచివాలయ అధికారులు నిర్వహిస్తారని జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర, టిపిఓ ఏసుబాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణికుమార్ పాల్గొంటారని, వీరితోపాటు మున్సిపల్ కౌన్సిలర్ రిజ్వానా బేగం మాలిక్, మెట్ల గోపి ప్రసాద్, వైఎస్ఆర్సిపి సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిల్ పక్ష నాయకులు బళ్ళ గంగయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొంటారని, ఈ సమావేశానికి సంబంధిత సచివాలయ అధికారులు, ప్రజలు పాల్గొని ఈ కాయాక్రమాన్ని విజయవంతం చేయాలనీ పట్టణ సచివాలయ కన్వీనర్ మతిన్ ఖాన్ కోరారు.

# నిరుపేదలకు అండగా - మేమున్నాం సేవా సంస్థ ఉంటుంది తోడుగా.

**పెడన తెలుగుతేజం :**గూడూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన బూసం వెంకట సుబ్బారాయుడు ఇల్లు 3 రోజుల క్రితం కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగి ఇల్లు మొత్తం కాలి బూడిద ఐపోయింది. ప్రస్తుతానికి ఆ కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు. వారి జీవనాధారం అయిన చేనేత మగ్గం కూడా మంటలలో కాలి పోయింది. ఇద్దరు కొడుకులు భార్య తో కలిసి వీధిన పడ్డారు.కష్టపడి కూడబెట్టుకున్న కాస్త డబ్బు కూడా మంటలలో కాలిపోయింది. ఆ కుటుంబం సహాయం కోసం మేమున్నాం సేవా సంస్థను సంప్రదించగా ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అత్యవసరమైన వంట పాత్రలు మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మరియు ఆ కుటుంబ సభ్యులకు బట్టలను మేమున్నాం సేవా సంస్థ సభ్యులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కలెక్టరేట్ ఆఫీస్ ఎఫ్ బ్లాక్ సుపరింటెంట్ బి.న్. పాల్ బాబు గారు, వీణం శ్రీనివాస్, కొత్తపల్లి విజయ భాస్కర్, పృథ్వి కోటయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గున్నారు.



# వివాదాలలో భవానిపురం పోలీసులు

- స్పందనకు కరువైన న్యాయం..!
- ఒకటి,రెండు ఇలా మరెన్నో....
- విచారణ పేరుతో రోజుల తరబడి కాలయాపన
- దళితుడి పై దాడి కేసులో అట్రాసిటీ నీ ఎందుకు తొలగించారు
- తమ ఆస్తులు కాజేసీ దాడి చేశారనే కేసు ఏమైంది
- తీరు మార్చుకొని భవానిపురం పోలీస్ స్టేషన్ పై తెలుగు తేజం ప్రత్యేక ఫోకస్






తెలుగు తేజం 8

## బాధితుడినే నిందితుడుగా చూపించారు

- చావు దెబ్బలు తిని రక్తపు గాయాలతో పోలీసులను ఆశ్రయిస్తే...
- తిరిగి బాధితుడు పైనే కౌంటర్ కేసు
- ఎమ్మెల్సీకి తలనొప్పులు తీసుకు వస్తున్న గొల్లపూడి లో గన్
- పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చిన ఎమ్మెల్సీ కుడి భుజం సమ్మోహనం

తలకాయ పగిలిన బాధితుడు భాస్కర్

**విజయవాడ (తెలుగు తేజం ప్రతినిధి)** ఒకటి,రెండు కాదు ఇలా ఎన్నో సంఘటనలు భవానిపురం స్టేషన్ ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరగా, న్యాయం జరగకపోగా స్పందనని ఆశ్రయించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ రేట్ నుంచి స్పందనని ఆశ్రయించిన సందర్భంలో, అక్కడ నుంచి వచ్చిన స్పందన ఫిర్యాదులు పై నేటి వరకు న్యాయం జరగక బాధితులు ఆవేదన చెందుతూనే ఉన్నారు. గుంటుపల్లి వాసి బాధితుడు భాస్కర్ అనే వ్యక్తి, గొల్లపూడి లో సతీష్ అనే బిల్డర్ వద్ద పనిచేసే క్రమంలో దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సందర్భంలో, దళితుడు అనే నెపంతో ఇటుకురాయితో తలకాయ పగలగొడతవే కాకుండా, అంటరానితనాన్ని చూపించారని, అట్రాసిటీ కేసు,ఈ కేసులో ఉండగా బాధితుడు పక్షాన నిలవాల్సిన పోలీసులే అట్రాసిటీని తొలగించి, ఓ చిన్న కేసుగా చూపించే ప్రయత్నం చేయడంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా సమాచారం. పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో ఉన్న ఓ ప్రదేశంలో అక్రమంగా కొంతమంది జొరబడి, తమ ఆస్తులను కాజేసేందుకు తాళాలు వేసి ఉన్న ప్రాంతంలో, దౌర్జన్యం గా వాటిని పగలగొట్టి, గుండాయిజం చేశారని,బాధితులు భవానీపురం పోలీసులు ఆశ్రయించి కేసు నమోదు చేసుకోవాలని బాధితులు కోరగా,ఇది కోర్టు పరిధిలో ఉన్నదని కేసు తీసుకోవడం కుదరదని భవానిపురం పోలీసులు తేల్చి చెప్పారు. సంబంధంలేని బయట వ్యక్తులు వచ్చి మా ఆస్తిలో ఉన్న షట్టర్ తాళాలు పగల కొట్టారని భవానిపురం పోలీసులు ఆశ్రయిస్తే, మాకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన చెందుతూ స్పందనని ఆశ్రయించారు, ఈ కేసులో నేటి వరకు ఎటువంటి చర్యలు లేకపోవడం ఇది మరో ఉదాహరణ. దర్గా ఫ్లాట్లలో మేము అద్దెకు ఉంటున్న షట్టర్ తాళాలు పగలగొట్టారని బాధితుడు గోపి భవానిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు అందుకున్న అనంతరం యక్నాలజిమెంట్ (రసీదు) ఇవ్వాలని బాధితుడు గోపి కోరగా భవానిపురం పోలీసులు యక్నాలజీమెంట్ ఇవ్వడానికి నిరాకరించారు, ఘటనలోనూ ఇలానే జరిగింది. ఇటువంటి ఘటనలలో భవానిపురం పోలీసులు మరొక మారు వివాదంలో చిక్కుకుంటున్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఓ పోలీస్ అధికారిపై అనేక ఆరోపణలు వచ్చిన సందర్భంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు,ఆ నేపథ్యంలోనే బదిలీ చేశారు. తీరు మార్చుకొని ఇక పారదర్శకంగా విధులు నిర్వహిస్తారని భావించిన భవానీపురం పోలీసులు ఎందుకని ఇలా వ్యవహరిస్తున్నారు.

# చెరువులను తలపిస్తున్న కాలనీ రోడ్లు... నిద్రావస్థలో అధికారులు..

**పెడన తెలుగుతేజం :**వర్షాకాలం ప్రారంభం అయిన నాటినుంచి ఆరోగ్యశాఖ అధికారులు పరిసరాల శుభ్రతపై పలు సూచనలు చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. శాతంలో ప్రబలే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ఆరోగ్య శాఖ వారు హెచ్చరికలు జారీ చేస్తున్న పంచాయతీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రజా ఆరోగ్యం పైన ఎన్ని హెచ్చరికలు జారీ అయిన గ్రామపంచాయతీ అధికారులు మాత్రం పంచాయతీలోని పారిశుధ్య పనులను పట్టించుకోవడం లేదని పలు గ్రామాల్లోని ప్రజలు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థ ఉన్న



ఎందుకు ఉపయోగం లేకుండా ఉందని వర్షం వచ్చి కాలనీల్లో రోడ్లు వర్షపు నీటితో నిండి ఉ ండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, అలాంటి ప్రదేశాలలో కనీసం బ్లీచింగ్ కూడాపిచికారి చేసే నాధుడు లేడని, వీటి ద్వారా గ్రామాల్లోని ప్రజలకు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అసలు పంచాయతీల్లో కార్యదర్శులు ఉన్నారా లేదా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సరే పంచాయతీ అధికారులు లేకపోయినా జగన్ సర్కార్ వచ్చిన తర్వాత గ్రామ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అధికారుల చుట్టూ తిరగకుండా తమ సమస్యలను గ్రామస్థాయి వాలంటీర్లకు విన్నవించుకుంటే సమస్యలు కొంతైనా పరిష్కారం అవుతాయని అనుకున్నా అందుకు భిన్నంగా గ్రామ వాలంటీర్ వ్యవస్థ ఉందని, గ్రామ వాలంటేర్ వ్యవస్థ' పూర్తిస్థాయిలో ఎక్కడ తమ విధులను నిర్వహించడం లేదని ప్రజలు ఆ వ్యవస్థ పై అసహనం చూపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామ పంచాయతీలోని పారిశుధ్య పనులను పర్యవేక్షించి బ్లీచింగ్ వంటి సరఫరా చేసి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం , (తెలుగుతేజం విలేఖరి):** జిల్లాలో డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాధజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, కీటక జనిత వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జులై మాసాన్ని డెంగ్యూ వ్యతిరేక మాసంగా పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇంటింటి జ్వరాల సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందన్నారు. డెంగు మలేరియా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలుటకు ముఖ్యంగా దోమలు కారణమన్నారు. వాటి పెరుగుదలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం జిల్లా అంతటా డ్రై డేగా పాటించేలాగా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి, జెడ్పి సీఈవో జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో జక్కంపూడి లో...

- గన్ని గోనె సంచుల నుండి రేషన్ బియ్యం తరలింపు
- ప్రభుత్వ వాహనాల నుండి ప్రైవేటు వాహనంలోకి రేషన్ బియ్యం మార్పిడి
- గతంలో ఇబ్రహీంపట్నంలో చేసిన సందర్భంలో ఒక మహిళ వీఆర్వో ఫిర్యాదుతో సస్పెండ్





**విజయవాడ (తెలుగు తేజం బ్యూరో)** ప్రజలకు మేలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది.పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే అడ్డుకోవాల్సిన అధికారి పక్కదారి పట్టారు.విజయవాడకు సమీపాన ఉన్న వైయస్సార్ కాలనీ జక్కంపూడి లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా ప్రభుత్వ రేషన్ వాహనాలలో నుండి గన్ని గోనెసంచుల తొ ప్రైవేటు వాహనంలోకి తరలించారు.ఈ తంతు అంతా వైయస్సార్ కాలనీ జక్కంపూడి, ఆంజనేయ స్వామి గుడి వెనకాల,శివనామ స్మరణం మంత్రం జపిస్తూ ఈ తంతు అంతా జరిగింది. ఈ అధికారి పేరుతో ఇక్కడ ఉన్న అక్రమార్కులు శివనామస్మరణం మంత్రం జపిస్తూ రేషన్ మాఫియా బరితెగించినట్టు తెలుస్తోంది.ఈ అధికారి గతంలోనూ ఇబ్రహీంపట్నం లో పనిచేసిన సందర్భంలో ఓ మహిళా విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదుతో నే సస్పెండ్ కు గురయ్యారని ప్రచారం జరుగుతుంది.ఇంతకీ ఈ అధికారి గతంలో ఎన్ని సార్లు సస్పెండ్ అయ్యారు, ఈ అధికారిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదు,ఈ అధికారి తీరు మారదా అని ఇటీవల ఓ ప్రభుత్వ నామినేటెడ్ పోస్ట్ లో ఉన్న ప్రధాన నేత సైతం ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ అధికారి అక్రమాలపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది ఈ అధికారి వల్ల తమకు చెడ్డ పేరు వస్తుందని ఈయన పక్కన సీటులో ఉన్న మరి కొంతమంది అధికారులు బాహాటంగా వాపోతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**వైయస్సార్ కాలనీ జక్కంపూడి లో ఏ ఏ ప్రభుత్వ రేషన్ వాహనాల నుండి రేషన్ తరలిస్తున్న వారి పేర్లు వాహనాల నెంబర్లు తో సహా వాస్తవ ఆధారాలతో సహా తెలుగు తేజం దినపత్రికలో.**

# నాటుసారా స్థావరాలపై విరుచుకుపడుతున్న పోలీసులు.



**పెడన తెలుగుతేజం :** జిల్లా ఎస్పీ జాషువా అదే ఆదేశాల మేరకు పెడన పరిసర ప్రాంతాల్లోని నాటుసారా స్థావరాలపై ఎస్ఐ రవిచంద్ర కుమార్ తనదైన శైలిలో దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ దాడులలో భాగంగా పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని దక్షిణ తెలుగు పాలెం ప్రాంతం నందు నాటుసారా తయారు చేస్తున్నాడు అనే సమాచారం తో ఎస్ఐ రవిచంద్ర కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడులు చేయగా 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనపరుచుకున్నారు. సారా ను తయారు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ రవిచంద్ర కుమార్ తెలిపారు. ఈ దాడులలో కృష్ణమూర్తి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, owned, by Pulivarthi Babu Rao, Shop No. 8, Sree Krishnadevaraya Municipal Complex, Eluru Road, Vijayawada - 2. Krishna Dt., A.P. Printed at Nagendra Enterprises Multi Color Offset, D.No. 29-7-33, KV Rao Street, Suryaraopet, Vijayawada - 2. Krishna Dt., A.P.,
Editor : PULIVARTHI BABU RAO, Cell : 9059591389, E-mail : telugutejam08@gmail.com. RNI No : APTEL/2009/27751 - All legal disputes should be within vijayawada juristiction only

# వాకాడు తెలుగుదేశం పార్టీ విలేకరుల సమావేశం

**తిరుపతి జిల్లా తెలుగు తేజం వాకాడు ప్రతినిధి**వాకాడు మంగళవారం బీసీ కాలనీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు నిన్న మాట్లాడిన మాటలకు తెలుగుదేశం పార్టీ వారు ఈరోజు వివరణ ఇచ్చారు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు కు చం దయాకర్ మాట్లాడుతూ మీరే అన్నారు మేము అనలేదు తెలుగుదేశం పార్టీ రూలింగ్ లో ఉన్న వాకాడు మండలంలో 19 పంచాయితీలో మా సర్పంచులు మా ఎంపీటీసీలు ఉన్నారని గ్రామాల్లో మరుగుదొడ్లు కట్టాలంటే ప్రతిపాదనలు మీ సర్పంచ్లు ఇవ్వాలి అవినీతి జరిగింది అన్నారు మేము కట్టామా మీరు కట్టారా అవినీతి ఎక్కడ జరిగింది అదే విధంగా నీరు చెట్టు కోట్లు సంపాదించారన్నారు కోట్లు సంపాదించే మోహాలేనా మావి పేదల కోసం పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ మీరు వెయ్యి మంది ఉండొచ్చు మేము 500 మంది కూడా పేదల కోసం పాటుపడే వ్యక్తులు మా నాయకుడు మండల అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ దువ్వూరు మధుసూదన్ రెడ్డిని ఆ విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు ఎవరు ఇక్కడ జమీందారులు కాదు ఎవరు సంగతి వాళ్ళు సంగతి అందరికీ తెలుసు ఇంతవరకు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి పెద్దాయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు రాజ్యసభ సభ్యుడుగా ఉన్నప్పుడు ఎప్పుడు కూడా ఇటువంటి సంస్కృతి లేదు ఆయన అన్నా ఆయన కుటుంబం అన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అదొక గౌరవం



ఎన్నడూ లేని విధంగా మీరు మాట్లాడటం మీరే మండలం మొత్తం కూడా అన్నీ చేసినట్టు చెప్పుకోవడం మంచి పద్ధతి కాదు అని మేము అనడం లేదు మీ పార్టీ నాయకులే మా దగ్గరకు చెపుతున్నారు. అందుచేత ఇకనైనా ఎన్ని మానుకొని ఉండడం మంచిది మీ పార్టీ అభివృద్ధి గురించి మీరు చెప్పుకోండి. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేణు నాయుడు అన్నమేటి చంద్రయ్య సుధాకర్ రెడ్డి మాజీ జడ్పిటిసి ప్రమీల ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, మోహన్ నాయుడు, బత్తిన పోలయ్య, తీపిలపూడి రమణయ్య పంటరంగం అరుణ్, వసంత్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలి- సిపిఎం నిరసన



**కావలి (తెలుగు తేజం ప్రతినిధి)** : కావలిలో విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలను అదుపు చేయాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద నిరసన తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వి. పెంచలయ్య మాట్లాడుతూ కూరగాయల ధరలు పెరిగి సామాన్యులు కొని తినలేని పరిస్థితులలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలను తగ్గించకుండా మీనమేషాలు లెక్కిస్తుందని, ఇది చాలా దారుణమని పెరిగిన ధరలతో ప్రజలు కొని తినలేని పరిస్థితులలో ఉన్నారని ఇప్పటికే అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు పెరిగాయని, ఇప్పుడు కూరగాయల ధరలు పెరిగినందువలన ప్రజలకు మోయలేని భారమైందని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాల మీద భారాలు మోపడం చాలా దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన కూరగాయల ధరల తో పాటు పెరిగి ఉన్న నిత్యవసర వస్తువుల ధరలను కూడా అదుపు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇలాగే పెంచుతూ పోతే తగిన సమయంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్, నాయకులు తలపల రత్నం, కే జాన్ సిపిఎం నాయకులు జి. మధుసూదన్ రావు, భోగి శెట్టి కృష్ణయ్య, వీసం బాబురావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి- చింతగుంట అంకయ్య



**నెల్లూరు జిల్లా తెలుగు తేజం బ్యూరో ఇంచార్జ్:**–నేడు వరంగల్లో జరుగు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జాతీయ సమావేశాన్ని కి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ విచేయుచున్నా సందర్భంగా జిల్లా నాయకుల ఆదేశానుసారం రాపూరు మండలం పరిధిలో నే మాదిగలు అంతా ఏకమై అధిక సంఖ్యలో తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండలం నాయకులు చింతకుంట అంకయ్య మాదిగ పిలుపునిచ్చారు.

## యువగళం పాదయాత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

### సూళ్లూరు పేటలో సంఘీభావ పాదయాత్ర లో పాల్గొన్న నెలవల సుబ్రహ్మణ్యం,

**తిరుపతి జిల్లా తెలుగు తేజం బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ భావితరాల భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర 2000 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా ఈరోజు సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర జరిగింది,ఈ కార్యక్రమం సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పురవీధులలో ర్యాలీగా వెళ్తూ బస్టాండ్ సెంటర్లోని, అంబేద్కర్ విగ్రహం వరకు జరిగింది,అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ, ఈ రాష్ట్ర చరిత్రలో యువగళం పాదయాత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దగ్గరగా చూస్తూ ప్రజలతో మమేకమై ప్రజాబలంతో



యువగళం ముందుకు సాగుతుందని అన్నారు,153 రోజులు ఎండనక వాననక అలుపెరగని పోరాటయోధుడిలా 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న నవ యువ నాయకుడు చేపట్టిన యువగలం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగాలని తెలియపరిచారు సూళ్లూరుపేట నియోజకవర్గంలో అధికార పార్టీ శాసనసభ్యులు సొంత పార్టీ నేతలే విరుచుకుపడుతున్న తప్పులను వేలెత్తి చూపుతున్న నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నటువంటి వ్యక్తి స్థానిక శాసనసభ్యులు అని అన్నారు,సూళ్లూరుపేట మున్సిపాలిటీలో సాక్షాత్తు ఒక్క కౌన్సిలర్ మరియు కో ఆప్షన్ సభ్యులే ఈ ప్రభుత్వం తీరుపై మరియు అధికారులపై విమర్శలు చేస్తున్నారంటే వీళ్ళ యొక్క అసమర్ధత పరిపాలన ఏవిధంగా ఉంది అనేదానికి నిదర్శనమని తెలిపారు శాంతికి నిలయమైన ఈ సూళ్లూరుపేట నియోజకవర్గం అవినీతికి అడ్డాగా బెట్టింగ్ క్రికెట్ గంజాయి మాఫియాలతో చెలరేగేలా ఈ అధికార పార్టీ శాసనసభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ పరస వెంకటరత్నం,జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురలీకృష్ణ రెడ్డి,సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఏ ఆర్ కిషోర్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి విజయ్ కుమార్ నాయుడు,ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,ప్రసాద్,నాయుడు పేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నానాబాల సుబ్బారావు, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి,దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు,రాష్ట్ర రైతులు కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, గూడూరు సుధీర్ రెడ్డి అవధానం సుధీర్, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి దార్ల రాజేంద్ర,రైతు విభాగ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేంపల్లి వెంకటేశ్వర యాదవ్, ఉపాధ్యక్షుడు కేవీ నాయుడు,నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు యుగంధర్, రాయప్ప పరుశురాం, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు నేరుగా లబ్ధిదారులు ఇంటి వద్దకు,

### జగనన్న సురక్ష కార్యక్రమంలో కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,



**తిరుపతి జిల్లా పెళ్లకూరు తెలుగు తేజం ప్రతినిధి** మండలంలోని చిల్లకూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఉమ్మడి జిల్లాల డి సీ సీ బీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏదైనా సర్టిఫికెట్స్ లు తీసుకోవాలంటే మండల అధికారులు, ఆఫీసర్లు చుట్టూ తిరిగినా కూడా అవి ఎప్పటికీ వస్తాయో తెలియని పరిస్థితిలో గత ప్రభుత్వం పాలన ఉండేది.మనందరి కోసం మనందరి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటరీలను నియమించి అర్హత పొందిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియపరిచాజగనన్న ప్రభుత్వంలో ఏమైనా సర్టిఫికెట్స్ కావాలంటే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వాళ్లకు కావాల్సిన 11 రకాల సర్టిఫికెట్స్ అందజేస్తున్నారు అని తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళకి కావాల్సిన సర్టిఫికెట్స్ ఇంటి వద్దకి అందజేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని 2024 లో మళ్ళీ గెలిపించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా , జగనన్న సచివాలయాల కన్వీనర్ రఘునాయుడు, తాసిల్దార్ ఎస్ రామయ్య, ఎంపీడీవో సురేష్ బాబు వ్యవసాయ అధికారి ప్రవీణ,పలువురు మండల అధికారులు సచివాలయ సిబ్బంది మరియు వాలింటర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు-వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన యువనేత లోకేష్



**కావలి (తెలుగు తేజం ప్రతినిధి)** : తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 2వేల కి.మీ. మైలురాయి చేరుకున్న సందర్భంగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం నాయకుడు గోనుగోంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యాన యువనేత లోకేష్ దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. దివ్యాంగులకు ఉపయోగపడే ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, హియరింగ్ మిషన్లు అందజేశారు. పులివెందులకు చెందిన వీరారెడ్డికి ఈ సందర్భంగా లక్షరూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఇన్ ఛార్జి సుబ్బానాయుడు, కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రూ.5వేల విరాళమిచ్చిన దివ్యాంగుడు

చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పెరుమాళ్లపల్లికి చెందిన దివ్యాంగుడు జీవన్ కుమార్ రెడ్డి తమకు వచ్చే పెన్షన్ తోపాటు కొంత సొంత డబ్బు కలిపి రూ.5వేల విరాళాన్ని యువనేతకు లోకేష్ అందజేశారు. గతంలో కూడా జీవన్ పార్టీకి విరాళమిచ్చారు. 1998లో తనకు చంద్రబాబునాయుడు కాలిశస్త్రచికిత్స చేయించారని, బాబును సిఎంగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపాడు. ఈ సందర్భంగా జీవన్ ను లోకేష్ అభినందించారు.

## లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం

### 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న లోకేష్ బాబు

### టీడీపీ గూడూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి కోటేశ్వరరావు



**తిరుపతి జిల్లా కోట తెలుగు తేజం ప్రతినిధి**మంగళవారంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర దాదాపు 2000 కిలోమీటర్లు విజయవంతంగా సాగిందని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వమైన వైకాపాపై నారా లోకేష్ ప్రారంభించిన దండయాత్ర విజయవంతంగా 2000 కిలోమీటర్లు పూర్తయింది అన్న. పాదయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. లోకేష్ బాబుకు ప్రతిచోట ప్రతి గ్రామంలో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారన్నారు, పాదయాత్రలో పేద బడుగు బలహీనవర్గాలు కర్షక రైతు శ్రామిక వర్గాలు కష్టనష్టాలను తెలుసుకుంటే విజయవంతంగా సాగుతుందన్నారు. లోకేష్ యువగలం పాదయాత్ర పాదయాత్ర కాదని ఇది ప్రజా చైతన్య యాత్ర అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యువనేతకు శుభాకాంక్షలు అలాగే లోకేష్ బాబుకు మద్దతుహొతెలుపుతూ పాదయాత్రలోహొలోకేష్ బాబు తో లక్షలాది మంది కార్యకర్తలు సామాన్య ప్రజలు పంచుకున్న మధురమైన క్షణాలనుహొదిగ్విజయ క్షణాలను చరిత్రలో నిలిచిపోయేలాహొ జరిగాయాని లోకేష్ : బాబునిహొగుండెల్లో పెట్టుకుని ఆప్యాయతను పంచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నన్నారు...

## చిట్టేడు కెనరా బ్యాంకులో అధికారులు బదిలీ..

### బ్యాంకు లో పని చేసే గోల్డ్ అప్రోజర్ నకిలీ బంగారు మార్పిడి నేపథ్యంలో కొనసాగుతున్న విచారణ..

### బ్యాంకు మేనేజర్ నందగోపాల్, క్యాషియర్ రమణయ్యల బదిలీ చేసిన ఉన్నతాధికారులు..

### నూతన మేనేజర్ గా బాధ్యత తీసుకున్న అనురాగ్..



**తిరుపతి జిల్లా తెలుగు తేజం ప్రతినిధి**తిరుపతి జిల్లా, కోట మండలం, చిట్టేడు కెనరా బ్యాంకులో నకిలీ బంగారం పై రుణాలు స్వాహా చేసిన ఇంటి దొంగల నిర్వాకం పై ఉన్నతాధికారులు విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో అవినీతికి పాల్పడిన గోల్డ్ అప్రోజర్ అంకయ్య పై విచారణ జరుగుతుండగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ బ్యాంకు మేనేజర్ నందగోపాల్ , క్యాషియర్ రమణయ్యలను బదిలీ చేశారు. నూతన మేనేజర్ గా అనురాగ్ బాధ్యతలు తీసుకున్నారు.. ఆ బ్యాంకు లో గోల్డ్ అప్రోజర్ గా పనిచేసే అంకయ్య, ఖాతాదారుల బంగారానికి నకిలీ బంగారు జోడించి రుణాలు తీసుకోవడం.. ఖాతాదారులకు మాయమాటలు చెప్పి వారి ఖాతాలో నకిలీ బంగారు పెట్టి రుణాలు పొందుతూ... అటు నమ్మిన ఖాతాదారులను.. ఇటు బ్యాంకును మోసం చేసి లక్షల్లో అవినీతి సొమ్మును దోచుకున్న వారి బండారం బయటపడిన విషయం తెలిసిందే.. బ్యాంకులో జరిగిన నకిలీ బంగారం మార్పిడి అప్రోజర్ అంకయ్యతో పాటు మేనేజర్, క్యాషియర్ కూడా సంబంధాలు ఉన్నట్లు ఖాతాదారులు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అధికారులను మార్చడమే కాకుండా బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...

## టీటీడీ సమన్వయంతో రోడ్ సేఫ్టీ చర్యలు.



**తిరుపతి జిల్లా తిరుపతి టౌన్ తెలుగు తేజం ప్రతినిధి.**తిరుపతి నగరంలో రోడ్ల సేఫ్టీకి టీటీడీతో సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని తిరుపతి నగర మున్సిపల్ కమిషనర్ హరిత ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. గత స్పందన ఫిర్యాదులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అన్ని విభాగాల అధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలో మరియు నగర పరిధిలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## 2000 కిలోమీటర్ల మైలు రాయిని చేరుకున్న లోకేష్ యువగళం పాదయాత్ర...



**నెల్లూరు జిల్లా కావలి తెలుగు తేజం ప్రతినిధి:**–తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మరో మైలురాయిని చేరుకుంది. జనవరి 27న కుప్పం నుంచి ప్రారంభించిన పాదయాత్ర మంగళవారం నెల్లూరు జిల్లాలో 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. కావలి నియోజకవర్గంలో కొనసాగుతున్న లోకేష్ పాదయాత్ర మంగళవారం ఉదయం కావలి మండలం, కొత్తపాళెంకు చేరుకుంది. కొత్తపాళెంలో మహిళలతో లోకేష్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామ సమీపంలో పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తయింది. దీంతో అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని లోకేష్ ఆవిష్కరించారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి రాగానే అదే గ్రామంలో ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తామంటూ మరో శిలాఫలకాన్ని కూడా లోకేష్ ఆవిష్కరించారు. 400 రోజులు, 4వేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా 2వేల కిలోమీటర్ల మైలు రాయిని నెల్లూరుజిల్లాలో పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. ఇవాళ రాత్రి పాదయాత్ర ఉదయగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

## వాకాడు కొండాపురంలో జగనన్న సురక్ష



**తిరుపతి జిల్లా తెలుగు తేజం వాకాడు ప్రతినిధి**వాకాడు మంగళవారం మండలంలోని కొండాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏనుగు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకాడు సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమమని అప్పట్లో కులం సర్టిఫికెట్ తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడే వారిని అవేవీ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సురక్ష కింద సచివాలయాల్లో 11 అంశాలకు సంబంధించిన సర్టిఫికెట్లను మంజూరు చేస్తుందని అందులో మొదటిది కులము ఆదాయము సర్టిఫికెట్లను ఇవ్వడం చాలా మంచి పరిణామం పేద ప్రజల కోసం జగనన్న ప్రభుత్వం సచివాలయాలు వాళ్ళింట్లో వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరక్కుండా సచివాలయాల్లోని వారి గ్రామాల్లో అధికారుల అందుబాటులో ఉండే విధంగా చేసిన ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అనాలి ఈ కార్యక్రమంలో పంచాయతీ డి ఎల్ పి ఓ రమణ వాకాడు తాసిల్దార్ నరసింహారావు వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ ఒక డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్ విఆర్వోలు మాజీ సర్పంచ్ రవి శేఖర్ రెడ్డి మహిళా పోలీసులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గూడూరులో జగనన్న సురక్ష కార్యక్రమం



**తిరుపతి జిల్లా గూడూరు తెలుగుతేజం ప్రతినిధి** గూడూరు పట్టణంలోని వాలయనందపురం 2బి వార్డు సచివాలయంలో మంగళవారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు హాజరయ్యారు అనంతరం స్థానికులకు పలు రకాల సర్టిఫికెట్లను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించే వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.